# బైబిల్లోని వంశావళులు

ప్రాచీన ఇశ్రాయేలు ప్రజలు తమ పితరులకు ప్రముఖ స్థానం యిచ్చేవారు. ఏయే కుటుంబాలు ఎవరి నుంచి వచ్చాయో తెలిపే వంశ పట్టికలు (వంశావళులు) బైబిల్లో వున్నాయి. ఆదాము నుంచి నోవహు వరకు (ఆది 5:1-32), నోవహు అతని ముగ్గురు కుమారులు షేము హేము యాసెతులు, షేము నుంచి అబ్రాహాం వరకు (ఆది 11:20-26) ప్రతి కుటుంబ పెద్దను (పురుషుణ్ణి) ఆదికాండము పేర్కొంటుంది. అబ్రాహాం శారాలకు దేవుడు వాగ్దానా చేసిన పుత్రుడు ఇస్సాకు. ఇస్సాకు వారసుల గురించి ఆదికాండము తెలియజేస్తుంది. అయితే, ఆది 25:12-18లోని వంశావళి శారా దాసి హాగరు ద్వారా అబ్రాహాంకు కలిగిన సంతానం గురించి తెలియజేస్తుంది. ఈ వాక్యభాగంలోని పేర్లు కవాను చుట్టుప్రక్కల ప్రాంతాల పేర్ల మీద ఆధారపడినవేగాని దేవుడు అబ్రాహాంకు అతని వారసులకు వాగ్దానం చేసిన దేశానికి సంబంధించినవి మాత్రం కావు. ఆదికాండములో వున్న ఈ పట్టికల్లోని అనేక పేర్లు వ్యక్తుల పేర్లుగాక వారి గోత్రాలకు వారున్న ప్రదేశాలకు సంబంధించిన పేరు (ఉదా :అది 10 అధ్యాయం). అయినా, వివిధ వ్యక్తుల ద్వారా వారు పొందిన అనుభవాల ద్వారా దేవుని ఉద్దేశాలు ఎలా నెరవేరాయో ఈ వంశావళులు తెలియజేస్తాయి.

ఇశ్రాయేలులో క్రమమైన కుటుంబ వంశావళి యాజక గోత్రమైన లేని గోత్రం వారిచే (నిర్గమ 6:16-25). ఇశ్రాయేలు తొలి రాజైన సౌలు పితరుల వివరాలు 1 దిన 1:1-9:44లో వున్నాయి. యాజకులు లేక రాజులు కాగోరేవారు తాము తమ పితరుల కుటుంబాలకు చెందిన వారమని నిరూపించుకోవాల్సి వుంది. బబులోను చెరనుంచి యూదులు తిరిగి వచ్చిన అనంతరం, సుమారు క్రీ.పూ.538 నుంచి వ్యక్తుల యోగ్యతను తెలియజేయడానికి వారి వంశావళులను పేర్కొనేవారు. ఎజ్రా గ్రంథంలోని వంశావళులు ఏయే కుటుంబాల వారు యాజకసేవ జరిగించాలో ఏయే కుటుంబాల వారు ఆలయపు పనులు చేయాలో ఏయే కుటుంబాల చరిత్ర సంశయాస్పదమైనదో తెలియజేస్తాయి (ఎజ్రా 2). యాజకులుగా కొనసాగడానికి తమ భార్యలైన ఇశ్రాయేలీయేతర స్త్రీలను ఎవరెవరు విడిచిపెట్టాలో ఎజ్రా 10 పేర్కొంటుంది (10:18-44)

రాజైన దావీదు వారసులే ఇశ్రాయేలును పరిపాలించాలి (2 సమూ 7:16; యెషయా 11:1-5; కీర్తన 89:3,4) యేసుక్రీస్తు వంశావళులు రెండూ (ఈ రెండు వంశావళులు ఒకదానికొకటి భిన్నంగా కనిపించి నప్పటికీ) (మత్తయి 1:1-17; లూకా 3:23-28) ఆయన దావీదు గోత్రీకుడని తెలియజేస్తాయి. ఇశ్రాయేలుతో దేవుడు చేసిన వాగ్దానాలన్నీ యేసులో నెరవేరాయన్న

విషయాన్ని ధృఢపరచడానికి మత్తయి సువార్త అబ్రాహాం పేరును ప్రస్తావిస్తూ ప్రారంభమౌతుంది. ఆ తర్వాత ప్రముఖ స్థానం ఇశ్రాయేలు రాజుల్లో ఘనుడైన దావీదుదే. చెర నుంచి తిరిగి వచ్చిన యూదుల వివరాలతో ఈ వంశావళి కొనసాగుతుంది (మత్తయి 1:17). లూకా సువార్తలోని వంశావళి, యేసుకు తండ్రిగా లెక్కించిన యోసేపు నుంచి వెనక్కు వెళ్తుంది. దావీదు యాకోబు అబ్రాహాంలను పేర్కొంటూ తొలి నరుడైన ఆదాము వరకు ఈ వంశావళి వెనుకకు వెళ్తుంది. ఇశ్రాయేలుకు మాత్రమే కాదుగానీ మానవజాతి అంతటికి యేసు ముఖ్యుడని ఈ వంశావళి తెలియజేస్తుంది.